క్లుప్తంగా

మదన్‌రెడ్డికే టికెట్ ఇవ్వాలి



క్యాంపు కార్యాలయం నుంచి బయటకు వస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్: నర్సాపూర్ బీఆర్ఎస్ టికెట్‌ను సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికే ఇవ్వాలని పలువురు నాయకులు సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నినాదాలు చేశారు. సోమవారం సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థులు జాబితా ప్రకటించారు. కానీ నర్సాపూర్ స్థానాన్ని పెండింగ్‌లో పెట్టారు. దీంతో జాబితా ప్రకటన అనంతరం పలువురు నాయకులు తదితరులు క్యాంపు కార్యాలయంలో మదన్‌రెడ్డికే ఇవ్వాలని నినాదాలు చేశారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



రామాయంపేటలో రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

రామాయంపేట(మెదక్): రామాయంపేటలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ప్రభుత్వ కళాశాల విద్యార్థులు రాస్తారోకో చేశారు. ఈ మేరకు వారు కళాశాల వద్ద నుంచి ర్యాలీగా వచ్చి బస్టాండ్ ఎదుట రోడ్డుపై బైఠాయించారు. రామాయంపేటలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. విద్యార్థులకు ఏబీవీపీ మద్దతు ప్రకటించింది.

జెండా ఆవిష్కరణ

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లోని బసవేశ్వరుని విగ్రహం వద్ద సోమవారం బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు బిజిలిపురం చిన్న వీరప్ప జెండా ఆవిష్కరించారు. హన్మంతు, సంగప్ప, శివకుమార్, మల్లికార్జున్, సంతోష్ కుమార్, బస్వరాజ్, శంకరప్ప, సుభాష్ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించాలి

హవేళీఘన పూర్(మెదక్): ఇందిరమ్మ రాజ్యం రావాలంటే తిరిగి కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని శివ్వాయిపల్లి గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సైబర్ మోసగాళ్ల వలలో పడొద్దు

చిలప్‌చెడ్(నర్సాపూర్): సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా జాగ్రత్త వహించాలని ఎస్‌ఐ షేక్ మహబూబ్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని చిట్కుల్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎఎస్‌ఐ మిస్బావుద్దీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పత్తిపంటల పరిశీలన

చేగుంట(తూప్రాన్): మండలంలోని అనంతసాగర్ గ్రామంలో పత్తి పంటలను రామాయంపేట ఏడీఏ వసంతసుగుణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి చేలలో రసం పీల్చే పురుగుతో పాటు పచ్చదోమ ఉధృతిని గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ శోభారాణి, రైతులు భూమయ్య, మల్లేశం, బాలయ్య పాల్గొన్నారు.

బ్రహ్మణపల్లిలో వ్యక్తి అదృశ్యం



భూపతి(42)

తూప్రాన్: మండలంలోని బ్రహ్మణపల్లిలో వ్యక్తి అదృశ్యమైన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. ఎస్‌ఐ శివానందం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గంగరామ్ భూపతి(42) అనే వ్యక్తి వెంకటాపూర్ గ్రామ సమీపంలోని సుగుణ పరిశ్రమలో పని చేస్తున్నాడు. ఈ నెల 19న జహీరాబాద్‌కు వెళ్తున్నానని భార్య శోభతో చెప్పి వెళ్లిన వ్యక్తి మూడు రోజులు గడిచినా.. ఇంటికి తిరిగి రాలేదు. ఫోన్ స్విచ్చాఫ్ వస్తుందన్నారు. భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

రూ.4.31 కోట్లు మాఫీ

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లి డీసీసీబీ ద్వారా 971 మంది రైతులకు రూ.4.31కోట్లు రుణమాఫీ అయినట్లు డీసీసీబీ మేనేజర్ ప్రద్యుమ్నరెడ్డి తెలిపారు. సోమవారం మహ్మద్‌నగర్ సొసైటీ, చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, సీఈఓ దుర్గాగౌడ్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ కౌడిపల్లి డీసీసీబీలో మహ్మద్‌నగర్ సొసైటీ పరిధిలో 509 మంది రైతులకు రూ.2.59కోట్లు, సోమక్కపేట సొసైటీ పరిధిలో 462 మంది రైతులకు రూ.1.72కోట్లు మాఫీ అయిందన్నారు. రూ.లక్ష పైన ఉన్న మరో 748 మంది రైతులకు మాఫీ రావాల్సి ఉందన్నారు. మహ్మద్‌నగర్, సోమక్కపేట సొసైటీ పరిధిలో రూ.9.72కోట్లు మాఫీ కావాల్సి ఉందన్నారు.

ఘనంగా నాగులపంచమి



చిలప్‌చెడ్(నర్సాపూర్): నాగప్రతిమకు అభిషేకం చేస్తున్న మహిళలు



పెద్దశంకరంపేటలో పుట్టల వద్ద..

జిల్లా వ్యాప్తంగా సోమవారం నాగుల పంచమిని పురస్కరించుకొని ఆలయాలన్ని ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో, పుట్టల వద్ద నాగ దేవత విగ్రహాలకు భక్తులు పంచామృతాలతో అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.



చేగుంట(తూప్రాన్): చేగుంటలో..



కొల్చారంలో నాగుల పుట్టల వద్ద..



మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలో..



కౌడిపల్లి(నర్సాపూర్): పోచమ్మ ఆలయం వద్ద ..



తూప్రాన్‌లో..

మైనంపల్లి దిష్టిబొమ్మ దహనం

మెదక్ మున్సిపాలిటీ: మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సోమవారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు మైనంపల్లి దిష్టిబొమ్మ దహనం చేశారు. మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు మైనంపల్లికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కొత్త బస్టాండ్ వరకు శవయాత్ర నిర్వహించి, దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ లావణ్యరెడ్డి , మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు సతీశ్, నవీన్, రంజిత్, నాయకులు తదితరులు ఉన్నారు.



మైనంపల్లి హన్మంతరావు దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ప్లాంటేషన్ పరిశీలన

కొల్చారం(నర్సాపూర్): మండలం కేంద్రం కొల్చారం నుంచి మొత్తం శెట్టిపల్లి గ్రామ శివారు వరకు ఉన్న జాతీయ రహదారి వెంట ఏర్పాటు చేసిన అవెన్యూ ప్లాంటేషన్ జిల్లా అదనపు కలెక్టర్ రమేశ్ ఆధ్వర్యంలో సోమవారం సందర్శించారు. ఆయన వెంట జెడ్పీ సీఈఓ శైలేశ్, డీఆర్డీఓ సాయి బాబా, ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి, ఏపీఓ మహిపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అరుంధతి ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య



హరికృష్ణ (ఫైల్)

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాజిపేట గ్రామానికి చెందిన యువకుడు మంగళి హరికృష్ణ(20) అతని ఇంటివద్ద పశువుల కొట్టంలో సోమవారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన మంగళి చెంద్రయ్య, లక్ష్మిలకు ఇద్దరు కూతుళ్లు, కొడుకు ఉన్నారు. కొడుకు హరికృష్ణ ఇంటర్ వరకు చదివి ప్రస్తుతం హైదరాబాద్‌లోని అతని బాబాయ్ వద్ద కులవృత్తి చేస్తున్నాడు. ఆదివారం హరికృష్ణ స్వగ్రామానికి వచ్చాడు. కుటుంబసభ్యులు ఎం అడిగిన సమాధానం చెప్పలేదు. సోమవారం సాయంత్రం ఇంటి పక్కన ఉన్న పశువుల కొట్టంలో తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయమై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దళితబంధు అర్హులకు ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న సంగమేశ్వర్



ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న దళితులు

పెద్దశంకరంపేట(మెదక్): ప్రభుత్వం అందిస్తున్న దళితబంధు పథకంలో అర్హులైన వారిని ఎంపిక చేయాలని కోరుతూ కులవివక్ష పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ అన్నారు. సోమవారం పలు ప్రజాసంఘాలు, దళితసంఘాల నాయకులతో కలిసి తహసీల్దార్ గ్రేస్‌బాయికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టెంకటి సర్పంచ్ సుధాకర్, అంబేడ్కర్ సంఘం నాయకులు కిషన్, మానిక్యం, అశోక్, సాయిలు, నాగయ్య, బాలయ్య, రమేశ్, యేసయ్య, దుర్గమ్మ, వినోద, చంద్రమ్మ, లక్ష్మి తదితరులున్నారు.

టేక్మాల్(మెదక్): మండలంలోని బర్దిపూర్ గ్రామంలోని దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని కోరుతూ ఎంపీడీఓ భారతికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో 80 దళిత కుటుంబాలుంటే.. కేవలం 8 మాత్రమే ఇవ్వడం ఎంటని ప్రశ్నించారు. అనంతరం మండలంలోని కాద్లూర్ గ్రామనికి చెందిన దళితులు దళితబంధు ఇవ్వాలని కోరారు. శ్రీనివాస్, యాదగిరి, దుర్గయ్య, రమేశ్, భూమయ్య, కిరణ్, సత్యయ్య, లక్ష్మయ్య, బాలకిష్టయ్య, శివశంకర్, మల్లయ్య, సుజాత, సత్యమ్మ ఉన్నారు.

బీమా డబ్బులు చెల్లించాలి

మెదక్ కలెక్టరేట్: అధికారుల నిర్లక్ష్యంతో మత్స్యకార్మికులకు అన్యాయం జరిగిందని, ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, మత్స్య కార్మిక సంఘం నాయకుడు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్‌రావుకు వినతిపత్రం అందించారు. అనంతరం మల్లేశం, శ్రీకాంత్ మాట్లాడుతూ.. జిల్లాలో 2020 నుంచి 2022 వరకు ప్రమాదవశాత్తు చనిపోయిన 38 మంది మత్స్యకార్మికులకు బీమా అందలేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి బీమా డబ్బులు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో జైలింగం, నగేష్, లలిత, మీనాక్షి, భాగ్యమ్మ, సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా అక్రమ మట్టి రవాణా

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని జీడిపల్లి గ్రామ శివారులో అక్రమంగా మట్టి రవాణా నిత్యం జోరుగా సాగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సోమవారం ఓ పరిశ్రమ కోసం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తుండటంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. అధికారులు దృష్టి సారించి అక్రమ మట్టి రవాణాను అడ్డుకోవాలన్నారు.

నాసిరకం గుడ్లపై విచారణ

సాక్షి ఎఫెక్ట్..

అల్లాదుర్గం(మెదక్): చిన్నారులకు పాడైన గుడ్లు ఇవ్వడంతో తినలేక పడేయడంపై నాసిరకం గుడ్లు అనే శీర్షికతో ఆదివారం ‘సాక్షి’ దినపత్రికలో వార్త ప్రచురితమైంది. ఈ ఘటనపై మండల అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగమణి సోమవారం ముస్లాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వం సరఫరా చేసిన పౌష్టిక ఆహారాన్ని పరిశీలించారు. నాసిరకం గుడ్లు ఇస్తున్నారని చిన్నారుల తల్లిదండ్రులు సూపర్‌వైజర్‌ని ప్రశ్నించగా, ఆమె స్పందిస్తూ.. మీకు ఇచ్చిన గుడ్లు గాలి రాకుండా డబ్బాలో పెట్టుకోవడంతో పాడైపోతున్నాయని బదులిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చిన గుడ్లు బయట గాలి తగిలేలా పెట్టుకోవాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో పాటు, ఇష్టం వచ్చినప్పుడు గుడ్లు ఇస్తున్నట్లు పిల్లల తల్లిదండ్రులు సూపర్‌వైజర్‌కు తెలిపారు.



ముస్లాపూర్ అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సూపర్‌వైజర్

బీవీఆర్ఐటీలో చేరినందుకు అభినందనలు

- విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్

నర్సాపూర్: ఇంజనీరింగ్ చదివేందుకు నర్సాపూర్‌లోని బీవీ రాజు ఇంజనీరింగ్ కాలేజీలో చేరినందుకు విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ విద్యార్థులను అభినందించారు. కాలేజీలో సోమవారం ఏర్పాటు చేసిన ఇండక్షన్ ప్రోగ్రాంలో ఆయన హాజరై, మాట్లాడుతూ... తమ కాలేజీలో చేరిన విద్యార్థులు విద్యాభ్యాసంలో మంచి సామర్థ్యం కల్గి ఉన్నారని చెప్పారు. సొసైటీ కార్యదర్శి ఆదిత్య విస్సం మాట్లాడుతూ.. కాలేజీలోని అన్ని బ్రాంచ్‌ల్లో అత్యుత్తమ అభ్యాస వాతావరణాన్ని అందించడానికి తమ కాలేజీ నిబద్ధతతో ఉందన్నారు. కాలేజీ డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ.. కాలేజీలో బోధకులను విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పరిచయం చేశారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్‌దూబె మాట్లాడుతూ.. కాలేజీలో అమలు చేస్తున్న అకడమిక్ ప్రోగ్రాంలను వివరించారు. అనంతరం కార్యక్రమంలో కాలేజీ సావనీర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాలేజీ మేనేజర్ బాపిరాజు, ఏఓ సురేశ్, హెచ్‌ఓడీలు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.



సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న సొసైటీ వైస్ చైర్మన్, సెక్రటరి ఇతర ప్రతినిధులు

తెలంగాణలో కుటుంబ పాలన

బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజేశ్వర్‌సింగ్



పార్టీ కార్యకర్తలతో రాజేశ్వర్ సింగ్

కొల్చారం(నర్సాపూర్): తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా కుటుంబ పాలన కొనసాగుతుందని నర్సాపూర్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్‌గా విచ్చేసిన ఉత్తరప్రదేశ్ శాంతినగర్ ఎమ్మెల్యే రాజేశ్వర్‌సింగ్ ఆరోపించారు. సోమవారం మండలంలోని పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనలో పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సింగాయిపల్లి గోపి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ సిద్ధిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట నుంచి 6 వేల మంది తరలింపు

శివ్వంపేట(నర్సాపూర్): రేపు మెదక్‌లో జరిగే సీఎం కేసీఆర్ సభకు శివ్వంపేట మండలం నుంచి 6 వేల మందిని తరలించేందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మండల ఇన్‌చార్జ్ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణగౌడ్ అధ్యక్షతన చండి ఫంక్షన్‌హాల్‌లో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ హరికృష్ణ, జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, నాయకులు కృష్ణారావ్, పిట్ల సత్యనారాయణ, మాధవారెడ్డి, గంగాధర్, వేణుగోపాల్‌రెడ్డి, రవినాయక్, సుదీర్‌రెడ్డి, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.



రామాయంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు



పాపన్నపేట(మెదక్): కొత్తపల్లిలో..



పెద్దశంకరంపేటలో ..

బీఆర్ఎస్ నాయకుల సంబురాలు



చిన్నశంకరంపేటలో..



తూప్రాన్‌లో..



నిజాంపేటలో..

జిల్లా వ్యాప్తంగా సోమవారం బీఆర్ఎస్ నాయకులు టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌లను తిరిగి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా సీఎం కేసీఆర్ ప్రకటించారు. దీంతో ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ర్యాలీలు నిర్వహించి, సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చేగుంటలో..

సంక్షిప్త వార్తలు

◆ **సీఎం సభను జయప్రదం చేయాలి**

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఈ నెల 23న మెదక్ పట్టణంలో జరగబోయే సీఎం సభను జయప్రదం చేయాలని మండల బీఆర్ఎస్ ఇన్‌చార్జ్, రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీయం సభకు చిలప్‌చెడ్ మండలం నుండి సమారు 4 వేల మంది కార్యకర్తలను తరలించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి, సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి, వైస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, యూత్ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు ముకుందరెడ్డి, మాణిక్యం పాల్గొన్నారు.

◆ **మెదక్ నుంచి పోటీకి దరఖాస్తు**

రామాయంపేట(మెదక్): మెదక్ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయడానికిగాను పీసీసీ కార్యదర్శి సుప్రభాతరావు దరఖాస్తు చేసుకున్నారు. ఈమేరకు తాను గాంధీభవన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌ను కలిసి దరఖాస్తు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు డాకి స్వామి, పట్టణ కార్యదర్శి వెంకటేశ్ వెంట ఉన్నారు.

◆ **బొడ్రాయికి పూజలు**

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని ముప్పిరెడ్డిపల్లిలో గ్రామస్తులు సోమవారం అర్చకుడు వేణుగోపాల్‌శర్మ ఆధ్వర్యంలో బొడ్రాయి శిలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రభావతి, ఉప సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, సంజీవ, చంద్రశేఖర్‌రెడ్డి, ఆత్మకమిటీ డైరెక్టర్ రాంరెడ్డి, నాయకులు ఎల్లక్షన్‌రెడ్డి, లక్ష్మణ్‌యాదవ్, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

◆ **కుర్చీల బహూకరణ**

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు దాత రఫీక్ కుర్చీలను అందజేశారు. కళాశాలలో ఫర్నీచర్ కొరత ఉన్న విషయం తెలుసుకున్న స్వచ్ఛంద సేవకులు రఫీక్ కళాశాలకు కుర్చీలను బహూకరించారు. ప్రిన్సిపాల్ హరిప్రసాద్ నాయుడు, లెక్చరర్లు పాల్గొన్నారు.

◆ **మహాధర్నాకు తరలిన తపస్ సంఘం నాయకులు**

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలువురు తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నాకు సోమవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామారావు మాట్లాడారు. మహాధర్నాకు వెళ్లిన వారిలో తపస్ సంఘం నాయకులు చక్రవర్తి, వెంకటేశ్, మల్లేశ్, తిరుపతి, అమరేశ్వరీ, రమేశ్ దేవానంద్ తదితరులు ఉన్నారు.

◆ **పోలీసుల కార్డన్ సెర్చ్**

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని ఎం.జలాల్‌పూర్ గ్రామంలో సోమవారం తెల్లవారుజామున పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. తూప్రాన్ సీఐ శ్రీధర్ పర్యవేక్షణలో సర్కిల్ పరిధిలోని ముగ్గురు ఎస్‌ఐలు, సుమారు 50 మంది సిబ్బంది గ్రామంలోని ఇళ్లలో తనిఖీ చేసి నంబర్ ప్లేట్లు లేని వాహనాలతో పాటు సరైన ధ్రువపత్రాలు లేనివాటిని స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలో వెల్దుర్తి ఎస్‌ఐ మధుసూదన్‌గౌడ్, సిబ్బంది ఉన్నారు.

◆ **కొనసాగుతున్న సెకండ్ ఏఎన్ఎంల సమ్మె**

మెదక్ కలెక్టరేట్: రెగ్యులరైజ్ చేయాలన్న డిమాండ్‌తో జిల్లాలోని సెకండ్ ఏఎన్ఎంలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం కలెక్టరేట్ ముందు కొనసాగింది. ఈ సందర్భంగా సెకండ్ ఏఎన్ఎంలు మాట్లాడుతూ.. ప్రభుత్వం స్పందించి మా న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు తన్వర్ పాల్గొన్నారు.

◆ **సీఎం సభకు భారీగా తరలిరావాలి**

కౌడిపల్లి(నర్సాపూర్): ఈనెల 23న మెదక్‌లో నిర్వహించే బీఆర్ఎస్ బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలి రావాలని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

రామాయంపేట(మెదక్): మెదక్‌లో నిర్వహించనున్న సీఎం సభను జయప్రదం చేయాలని నార్సింగి ఎంపీపీ సబిత విజ్ఞప్తి చేశారు. ఆమె మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు.

◆ **ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి టికెట్ రాకపోతే రాజీనామా చేస్తా**

కౌడిపల్లి(నర్సాపూర్): నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ మరోసారి టికెట్ ఇవ్వకపోతే మండల కోఆప్షన్ పదవికి రాజీనామా చేస్తానని మండల కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ హైమద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.